శుభవాస్తు

# వాస్తు మినీ బుక్



ప్రతులకు :-

సురేష్ సిద్ధాంతి,
దాసరి మునిదాసు, షాప్ నెం.9
పాతాళగంగ రోడ్, శ్రీశైలం.
**సెల్ : 98481 14778**

## అంకితం



అపూర్వ, అపురూప, అపరిమిత శక్తులు కలిగిన
ఆదిదంపతులకు హృదయపూర్వకంగా.......

రచయిత
సురేష్ సిద్ధాంతి

## కృతజ్ఞతలు

1. ఈ చిట్టి పుస్తకమునకు సహకరించిన శ్రీ మెడికుర్తి శ్రీహరి (దుబాయ్, పూర్వం యలహంక, బెంగుళూరు) గారికి,
2. నిండు మనస్సుతో సంపూర్ణ సహాయ సహకారములను అందించి మా ఎదుగుదలకు తోడ్పడుతున్న కాంక్రీట్ ఇండియా కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి గారికి మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి (బెంగుళూరు) గారికి,
3. ఈ పుస్తక విడుదలకు సంపూర్ణంగా సహకరించిన శ్రీ నారాయణ భట్ (అమ్మేరి, కాసర్‌గోడ్, కేరళ) గారికి,
4. విడుదలైన నా పుస్తకాలను కొని నాకు తగిన మానసిక స్థైర్యాన్ని అందిస్తున్న **మీకు** నిండు హృదయంతో.....

**రచయిత**

## విషయ సూచిక

1. వాస్తు శాస్త్రం 5

2. వాస్తుపై అనుమానాలు 8

2. వాస్తు దోషాలు 12

**3.** వాస్తులో అభివృద్ధి కారకాలు 13

**4.** నిరాశ, వాస్తు సవరణ, విజయం 18

**5.** కొన్ని ముఖ్య విషయాలు 21

**6.** వాస్తు జనరల్ పాయింట్స్ 28

**7.** ఇతర విషయాలు 37

**8.** గృహ నమూనా పటములు 47

**9.** ప్రపంచంలోనే అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్ 63

## వాస్తు శాస్త్రం

అనాది కాలం నుంచే వాస్తు శాస్త్రం వాడుకలో ఉంది. అయితే నేటి కాలంలోలా పూర్వ కాలంలో సమాచారాన్ని చేరవేసే విధానము అతి తక్కువగా ఉండేది. నేడు సమాచార విప్లవం వల్ల ప్రతి ఒక్క విషయం క్షణాలలో ఎల్లలు దాటుతోంది. వాస్తు శాస్త్రము మనిషి జీవనానికి మరియు ఎదుగుదలకు సంపూర్ణ సహాయ సహకారములను అందిస్తున్నది. పుస్తకం చిన్నది కావున విషయాన్ని సూక్ష్మంగా రెండు వాఖ్యాలలో తెలుసుకుందాము. వాస్తు శాస్త్రమును పాటించడం వల్ల మానసిక ఆనందం కలిగిన జీవితాన్ని అనుభవించవచ్చును. ఒక నిర్మాణమును వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించుకున్నట్లు అయితే అందువున్న గృహస్థులు మానసిక ఆనందాన్ని కలిగి ఉందురు, అంతియేకాక నిరంతరం అభివృద్ధి చెందుతూ ఉందురు. వాస్తు శాస్త్ర

రీత్యా నిర్మాణమైన గృహము, గృహస్థులకు అభివృద్ధిని అందిస్తూ ఉండును. గృహస్థులు ఏ పని చేసిననూ అందు నష్టము రాకుండా లాభాలు వచ్చేలా ఆ గృహ వాస్తు సహాయం కావించును. ముఖ్యంగా వాస్తు శాస్త్రమును పాటించినచో మానసిక వ్యాకులత వుండదు. మానసిక ధైర్యాన్ని నిండుగా ప్రసాదించును. మానసిక ధైర్యమున్న వారు ఏ వ్యవహారములనైననూ అవలీలగా సాధించు కొందురు. మానసిక దౌర్భాగ్యులు సాధించుకునే విషయాలను ప్రక్కన పెడితే ఉన్నవి ఊడగొట్టుకుంటూ ఉంటారు. జీవితంలో నష్టాలు సంభవిస్తూ ఉంటే, మానసిక దౌర్భల్యం అధికమవుతూ ఉంటే, ప్రశాంతత లేని జీవితాన్ని అనుభవిస్తూ ఉంటే మీ గృహము యందు వాస్తు దోషాలు ఉన్నాయని చెప్పవచ్చును. ఇలాంటి పై అనుభవాలను మీరు ఎదుర్కొంటూ ఉంటే మీరు ఒక అనుభవజ్ఞుడైన వాస్తు

శాస్త్రవేత్తను సంప్రదించి తగిన సహాలను పొంది మీ గృహమునకు తద్భిన్నముగా సరవణలు పాటించి అభివృద్ధిలోకి రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

వాస్తు పాటిస్తే కోట్ల కొద్దీ ధనము వస్తుందని రాజులు అవుతారని ఎవరైనా చెబితే దానిని నిజమైన మాటగా తీసుకోవలసిన అవసరం లేదు. వాస్తు పాటిస్తే కోట్ల కొద్దీ ధనము వస్తుందో లేదో కానీ మానసిక ప్రశాంతత మాత్రం వస్తుంది. ధనము ఉన్న వారు ఎందరో మానసిక ప్రశాంతత లేక తల్లడిల్లి పోతున్నారు. మానసిక శాంతి యొక్క విలువ కోటీశ్వరులకు బాగా ఎరుక.

అభివృద్ధి లేని వారు, మానసిక క్షోభకు గురి అవుతున్న వారు వాస్తును పాటిస్తే అప్పుడు తప్పకుండా వాస్తు శాస్త్రం యొక్క విలువ బాగా అవగతమవుతుంది.

## వాస్తు పై అనుమానాలు

డాక్టర్‌కు, ఇంజనీర్‌కు, న్యాయవాదికి ఒక డిగ్రీ పట్టాను ప్రభుత్వం ఇస్తుంది. ఒక పద్ధతి ప్రకారము వీరు తమ వృత్తులను సాగిస్తారు. ఏదైనా వృత్తి సమస్యలో వీరి ఆలోచన, ఆచరణ దాదాపుగా ఒకటే విధంగా ఉంటుంది. అదే వాస్తు శాస్త్రవేత్తకు పట్టా అన్నది ఉందా? లేదనే విషయం మీకు బాగా తెలుసు. ఎవరైనా సరే వాస్తు చూస్తామని వారి ఇంటి ముందు బోర్డు తగిలించుకో వచ్చును. అదే న్యాయవాదికో, డాక్టర్‌కో, ఇంజనీర్‌కో పట్టా లేకపోతే బోర్డు వేసుకోవడానికి కుదరదు, పైగా పెద్ద నేరము. కానీ నేడు కొందరు వాస్తు శాస్త్రం గురించి నాలుగు విషయాలు తెలిసినంతనే వారి ఇంటి ముందు వాస్తు శాస్త్రవేత్త అని బోర్డు పెట్టుకోవచ్చును. వాస్తు శాస్త్రంపై పూర్తిగా పట్టు,

అవగాహన లేని వారు ఒక క్రమపద్ధతిలో వాస్తు శాస్త్రమును గృహస్థులకు బోధించ లేరు. అందుకే ఒక వాస్తు శాస్త్రవేత్తకు, ఇంకొక వాస్తు శాస్త్రవేత్తకు స్పష్టంగా తేడాలు వస్తుంటాయి. అనుభవజ్ఞులైన వాస్తు శాస్త్రవేత్తలు మాత్రం ఒక్కటే విధానమును అనుసరిస్తూ ఉంటారు. అందుకే వీరిచే వాస్తు సలహాలను పొందిన వారు మంచి అభివృద్ధిని సాధించుకుంటూ ఉంటారు.

ధన సంపాదన కోసం వాస్తు శాస్త్రమును ఎన్నుకోవడం చాలా తప్పు. ధనాన్ని సంపాదించుకోవడానికి ఎన్నో మార్గాలు కలవు. అంతేకానీ వాస్తు శాస్త్రం పేరు చెప్పి తెలిసీ తెలియని జ్ఞానంతో గృహస్థులను తప్పుదోవ పట్టించి ధనాన్ని దండుకోవడం తప్పేకాదు, నేరం కూడా. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ప్రజలకు సరియైన వాస్తు సలహాలను ఇచ్చి తను సంపాదించుకోవడమే కాక వాస్తు శాస్త్రమునకు మంచి

పేరు సంపాదిస్తాడు. దురదృష్టవశాత్తు నేడు కొందరు జిత్తులమారి బ్రతకనేర్చే వారు సంపాదనా మార్గంగా వాస్తు శాస్త్రమును ఎన్నుకుంటున్నారు. ఇటువంటి వారి వల్లే వాస్తు శాస్త్రమంటేనే ప్రజలలో గుర్తింపు, విలువ రోజురోజుకు పడిపోతున్నది. ఏదో ఒక రోజు వాస్తు శాస్త్రంపై ప్రభుత్వ కట్టడి ఏర్పడవచ్చును. అప్పుడు అనుభవజ్ఞులైన వాస్తు శాస్త్రవేత్తలు మాత్రమే సమాజంలో ఉంటారు. నేడు ప్రజల పంథాలో ఎంతో మార్పు కానవస్తున్నది. తమ గృహాలకు వాస్తు సవరణలు చేసుకోవలెనన్నా వాస్తు రుసుముకు వెరవక ఒక అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తను మాత్రమే తమ గృహానికి ఆహ్వానిస్తున్నారు. ఈ మార్పు హర్షించదగ్గదే. వాస్తు శాస్త్రంపై మిడిమిడి జ్ఞానం గల వారు తెలిసీ తెలియని విధానాలను ప్రజలకు తెలియజేసి తప్పుదోవ పట్టించి చెడు ఫలితాలు వచ్చేలా చేస్తున్నారు. తద్వారా ఎందరో గృహస్థులు అనేక విధాలైనటువంటి

ఇబ్బందులకు గురి అవుతున్నారు.

వాస్తు శాస్త్రమును పాటించి మంచి ఫలితాలు రాబట్టుకోవాలంటే ఒకటే విధానము. మంచి పేరు, అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తను మాత్రమే సంప్రదించండి. వాస్తు రుసుముకు వెనకాడవద్దు. అనుభవజ్ఞులకు ఒక్కసారే చెల్లిస్తారు. అనుభవం లేని వారి వల్ల ఎప్పుడూ ధనాన్ని నష్టపోతూ ఉండాల్సి వస్తుంది. సూక్ష్మ విషయాన్ని తెలియజేయడమైనది. ఇక పాటించడం మీ వంతు. వాస్తు శాస్త్రం ఎప్పటికీ చక్కగా పని చేస్తుంది. ఇది మాత్రం పచ్చి నిజం. ఉన్న మతలబు అంతా మంచి శాస్త్రవేత్తను ఎన్నుకోవడంలోనే ఉంది. వాస్తు శాస్త్రంపై అనుమానం అనవసరం. వాస్తు శాస్త్రవేత్తపై అనుమానం అవసరం. మంచి వారిని ఎన్నుకోండి, కలకాలం సుఖ సంతోషాలతో నిత్య అభివృద్ధితో మీ పిల్లాపాపలతో ఆనందంగా ఉండండి.

## వాస్తు దోషాలు

వాస్తు దోషాలు అంటూ ఏమీ లేవు. మనం జీవితంలో అనుభవించే ఎన్నో కష్టాలను, నష్టాలను, ఆటుపోట్లను వాస్తు సరి చేసుకోవడం ద్వారా నివారించుకోవచ్చును. అందువల్లే మనం అనుభవించే కష్టాలను వాస్తు దోషాలుగా చెప్పుకోవడం జరిగినది.

అప్పులు అధికం కావటం, వీటిని తీర్చుడానికై తిరిగి అప్పులు చేయడం, అవమానాలు, జప్తులు, దివాళా తీయడం, మానసిక క్షోభ, వ్యాపార నష్టాలు, గొడవలు, కొట్లాటలు, ఎదుగుదల లేకపోవడం, ఇంటిలో అశాంతి, సన్యాసం, మరణాలు, యాక్సిడెంట్లు, దహనాలు, దొంగతనాలు ఇటువంటి ఎన్నో సమస్యలకు వాస్తు శాస్త్రం పరిష్కారమును చూపగలదు. గృహములో వాస్తు దోషాలు ఉన్నట్లు అయితే ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. వాస్తు శాస్త్రమును చక్కగా

పాటించడం వల్ల భవిష్యత్తులో రాబోయే కష్ట నష్టాలను కూడా ఆపుకోవచ్చు.

## వాస్తులో అభివృద్ధి కారకాలు

నారాయణ స్వామికి ఒక కుమారుడు, ఒక కుమార్తె. ఈయనకు ఒక చిన్న ప్రింటింగ్ ప్రెస్ కలదు. ఈయన ప్రెస్ ముందే ఒక మెడికల్ ఏజెన్సీ కలదు. దీని యజమాని సూర్యం. చూస్తుండగానే సూర్యం ఏజెన్సీ దినదినాభివృద్ధి చెందుతూ అందనంత ఎత్తుకు ఎదిగి పోయాడు. పిల్లలను ఉన్నత చదువులకై మెగాసిటీకి పంపాడు. నిండా బ్యాంక్ బ్యాలెన్సులు, కొత్తగా తెచ్చిన కారు, నూతన గృహం, మాట్లాడితే ఏదో ఒక ఫంక్షన్. వీటినన్నింటినీ చూస్తున్న నారాయణ స్వామికి కంటిలో నీరు వస్తున్నది. తను మాత్రం ఎదుగూ బొదుగూ లేని జీవితాన్ని అనుభవిస్తున్నాడు. కనీసం ఉన్న స్కూల్లోనే పిల్లలకు ఫీజులు కూడా కట్టలేక పోతున్నాడు. ఇంటిలో

సరైన బట్ట లేదు. కావాల్సిన ఆహారం వండుకోవడానికి కూడా ఆర్థిక స్థోమత లేదు. పిల్లలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది. ఏమి చేసి అయినా సరే పిల్లలకు అన్నీ అమర్చాల్సిందే. అయితే ఎన్ని చేసిననూ అభివృద్ధి అనేది కానరావడం లేదు. పిల్లలను దృష్టిలో ఉంచుకొని చివరికి మనస్సును చంపుకొని ఎదురుగా గల సూర్యం దగ్గరకు వెళ్లి తను ఎదిగే ఉపాయం చెప్పమని కళ్లనీళ్ల పర్యంతమవుతూ ప్రాధేయపడెను. అంతట సూర్యం గారు కేవలం ఒకే ఒక చిన్న సలహాను ఇచ్చారు. ఒక వాస్తు సిద్ధాంతి ఫోన్ నెంబర్ ఇచ్చి వీరిచే నీ గృహాన్ని పరిశీలింప చేయించుకోమని తెలియజేసెను. నారాయణ స్వామి ఆలస్యం చేయక ఆ సిద్ధాంతిని సంప్రదించి, గృహానికి ఆహ్వానించి తగిన సవరణలను పొందెను. ఒక్క రోజు కూడా ఆలస్యం చేయక సవరణలన్నింటినీ పాటించెను. దినాలు గడిచే కొద్దీ

మానసిక క్షోభ ఆశ్చర్యకరమైన రీతిలో తగ్గిపోతున్నది. ఏదో తెలియని ఆకర్షణ. ఎదగడం ప్రారంభమైనది. అంత వరకు బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన జీవితం నేడు కలర్‌లో కనిపిస్తున్నది. కుటుంబంలో సంతోషం మొదలైంది. ఒకనాడు నింపాదిగా ఆలోచన చేసిన నారాయణ స్వామికి తను చేసిన పొరపాటు పని అర్థమైనది. తను వాస్తు చూపించు కోవాలనుకున్నాడే కానీ మంచి ఫలితాలు పొందాలని తలచలేదు. వాస్తు రుసుముకు కక్కుర్తి పడినందుకు ఎన్నో సంవత్సరాలు కుటుంబాన్ని అంతటినీ ఏడిపించాడు. అదే మొదటే ధనానికి కక్కుర్తి పడక ఒక అనుభవజ్ఞుడైన సిద్ధాంతిని పిలిపించి ఉంటే తన కుటుంబమంతా ఎంతో అభివృద్ధిని పొంది ఉండేది కదా! అక్షరాల ఇది తన తప్పిదము. కుటుంబ సభ్యుల కర్మ. ఈ సూక్ష్మాన్ని ఎదురుగా గల సూర్యం గమనించాడు. అందుకే అతడు

ఎంతో అభివృద్ధిని సాధించుకున్నాడు.

నారాయణ స్వామి గృహములో వాస్తు సిద్ధాంతి చేపట్టిన సవరణలు ఇవి. పెరిగిన వాయవ్య దోషాన్ని సవరించడం, గృహములో ఉత్తర ఈశాన్యమును పెంచడం, తూర్పు మరియు ఉత్తరములకు కాస్త ఖాళీ జాగా వచ్చేలా మార్పులు సూచించడం, దక్షిణమున గల పల్లము ప్రాంతమును మెరకగా చేయడం ఇతరత్రా.

వాస్తులో అభివృద్ధి కారకాలు ఎన్నో కలవు. నాలుగు మూలలు, నాలుగు దిక్కులు. వీటి సమపాళ్ళ ఫలితమే సంపూర్ణ వాస్తు. వీటిలో ఈశాన్యము రాజు లాంటిది. ఈశాన్య దోషములు ఉండకుండా చూసుకోవాలి. ఏ గృహమునకైతే ఈశాన్యము పెంపు అవుతుందో ఆ గృహము యందలి గృహస్థులకు అభివృద్ధి తృప్తికరంగా అందుతుంది. దక్షిణము పల్లము ఉండరాదు. దక్షిణము మెరక అయినచో ధనానికి కొరత ఉండదు. ఉత్తరము

ఖాళీ జాగా (స్థలము) ఉన్నట్లు అయితే ధనము బాగా ఉంటుంది. తూర్పున ఖాళీ స్థలము ఉన్నట్లు అయితే కీర్తి, ప్రతిష్ట, ఆరోగ్యం బాగా ఉంటాయి. ఈశాన్యము బాగా ఉన్నట్లు అయితే దాని మంచి గురించి చెప్పడానికి ఈ చిరు పుస్తకము సరిపోకపోవచ్చును. ఆహారానికి రుచి రావాలంటే అన్నీ సమపాళ్లలో ఉండాల్సిందే. ఒకటి ఎక్కువైనా, తక్కువైనా రుచి రాకపోవచ్చు. అలాగని ఒక పదార్థం గొప్ప, ఇంకో పదార్థం దిబ్బ అనడం సరికాదు. సమపాళ్ళ సరితూకమే రుచి. అయితే ఉప్పు అనే పదార్థానికి కాస్త విలువ ఎక్కువనే చెప్పుకోవచ్చు. అండ పిండ బ్రహ్మాండంగా పదార్థములను చేర్చి వంట చేసినా ఉప్పును వేయకపోతే రుచి రాదు. అలాగే వాస్తులో కూడా అన్ని దిక్కులు, మూలలు సరిగా ఉన్నప్పుడు మాత్రమే అంతా బాగుంటుంది. ఏది చెడినా పరిస్థితులలో మార్పు స్పష్టంగా తెలుస్తుంది. అన్ని దిక్కులు, మూలలపైకి

ఈశాన్యమునకు విలువ అధికము. ఈశాన్యము బాగా ఉన్నట్లు అయితే మంచి ఫలితాలను గృహస్థులు అందుకోగలరు. మీ గృహములో ఈశాన్యం చెడకుండా చూసుకోండి. ఒక అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తను సంప్రదిస్తే అతను మీకు తప్పకుండా సరైన వాస్తు సలహాను, సవరణలను అందించగలడు.

## నిరాశ, వాస్తు సవరణ, విజయం

గృహమునకు వాస్తు సరిగా లేకపోయినా లేక వాస్తు శాస్త్ర రీత్యా గృహ నిర్మాణము జరుగకపోయినా, అభివృద్ధి మాట అటుంచి గృహస్థులు రోజు రోజుకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోలేక నిరాశకు లోనవుదురు. మనిషికి శక్తి ఎంతని ఉంటుంది. ఎంత శక్తి ఉన్ననూ ఒకానొకనాడు నిరాశ, నిరాశక్తత ఆవరిస్తుంది. ఎదుర్కొనే పోరాట శక్తి ఉన్ననూ పరిస్థితులు అనుకూలించకపోతే

గృహసులు నిరాశకు లోనవుదురు.

నిరాశకు లోనయ్యే అంశాలు వాస్తు శాస్త్ర రీత్యా మన గృహములో ఉన్నాయా? అవును ఉన్నాయి. వాటిలో కొన్నింటిని మాత్రం చెప్పుకుందాము. చెడు వీధిపోట్లు, తూర్పు, ఈశాన్యములలో అధిక బరువులు, దక్షిణము నైరుతి, పశ్చిమము చాలా కొద్దిపాటిగా పల్లముగా ఉండడం, ఆగ్నేయ దోషాలు, వాయువ్య దోషాలు ముఖ్యమైనవి. అన్నీ చెప్పారు ఇంకా ఏమున్నాయను కోరాదు. వాస్తు శాస్త్రంలో ఎన్నో సంగతులు కోట్ల కొద్దీ కలవు. చిన్న పుస్తకం కావున ఎక్కువగా చెప్పుకోవడం లేదు.


గృహములో వాయవ్య, ఆగ్నేయ నడకలు ఎక్కువ అయిననూ సంతోషం తగ్గిపోతూ ఉంటుంది. అశాంతి పెచ్చరిల్లుతుంది. కాని పనులతో, వేధింపులతో, కోపాలతో, నిష్టూరాలతో వేగి పోవాలి. ఉన్న శక్తి

అంతయూ దీనికే ఖర్చు అయితే ఇక మనిషికి మిగిలేది నిరాశే కదా! ఇప్పుడు మనం నిరాశను జయించాలి. సూక్ష్మంగా కొన్ని విషయాలను తెలుసుకుందాము. గృహములో వాయవ్య, ఆగ్నేయ నడకలు అధికంగా ఉన్నాయేమో గమనించాలి. అలా ఉన్నట్లు అయితే స్వంత నిర్ణయం తీసుకోక మంచి వాస్తు సిద్ధాంతిని పిలిపించుకొని ఆయన ఇచ్చే సవరణలను పొంది పాటించాలి. మిగిలిన దోషాలన్నింటినీ ఆయనే ఏరి పారేస్తాడు. జీవితంలో నిరాశ తొలగిపోతే విజయం తప్పకుండా వరిస్తుంది. నూతన శక్తి, అధిక ఉల్లాసం, సంతోషం, సాధించాలన్న తపన, మనస్సును ఆవరించి అనేక విధాలా ప్రయత్నాలు చేసి కరాఖండిగా విజయాన్ని పొందుదురు. విజయీభవ.

## కొన్ని ముఖ్య విషయాలు

వాస్తు శాస్త్రంలో ఎన్నో ముఖ్య విషయాలు కలవు. వాటిలో కొన్నింటిని మాత్రం చర్చించుకుందాము. వాస్తు శాస్త్రంలోనే అతి ముఖ్యమైన సంగతి వీధిపోట్లు. వీధిపోట్లలో అనేక రకాలు కలవు. చెడు వీధిపోట్లు, మంచి వీధిపోట్లు అనునవి కలవు. చెడు వీధిపోట్లు చెడును కలిగించును. మంచి వీధిపోట్లు మంచిని కలిగించును. ఇప్పుడు ఒక ఆశ్చర్యకరమైన విషయము తెలుసు కుందామా. మంచి వీధిపోట్లు కూడా ఒక్కోసారి చెడు ఫలితాలను ఇస్తాయి. ఇది చదవడానికి అనుమానంగా, ఆశ్చర్యంగా ఉండవచ్చును. అయితే ఇది మాత్రం నిజం. తూర్పు వీధిపోటు శుభకరమైన ఫలితాలను గృహానికి అందించును. ఇదే తూర్పు వీధిపోటు ఒక్కోసారి చెడు ఫలితాలను కూడా ఇవ్వవచ్చును. ఎలాగో తెలుసా. ఒక గృహమునకు

ఉత్తర ఈశాన్య వీధిపోటు ఉన్నట్లు అయితే అదే గృహమునకు తూర్పు వీధిపోటు ఉన్నప్పుడు ఆ తూర్పు వీధిపోటు శుభ ఫలితమును ఇవ్వకపోవచ్చు. అయితే నా అనుభవంలో ఇటువంటి వాటిని చూసినందువల్ల తెలియ జేయడమైనది.




ఒక్కోసారి నమ్మలేని నిజాలను కూడా వాస్తు శాస్త్రరీత్యా శ్రద్ధగా పరిశీలించినప్పుడు ఔరా! అనిపించక మానదు. ఇలాంటి విషయాలే ఎన్నో కలవు. పశ్చిమము పల్లమై ఆగ్నేయ దోషము అనగా ఆగ్నేయ వీధిపోటు ఇతరత్రా ఉన్నప్పుడు చేతికి వచ్చిన వాడు

తపీమనవచ్చును. జీర్ణించుకోలేని సంఘటనలను ఎదుర్కోవలసి రావచ్చును. ఇలాంటి వీధిపోట్లలోనే ఇంకో విషయాన్ని చూద్దాము.

ఆగ్నేయ వీధిపోటు గల గృహమునకు వాయవ్యంలో ఉప గృహము ఉండకుండా చూసుకోవాలి. అలాకాక వాయవ్యములో ఉప గృహము ఉన్నట్లు అయితే కష్టాలు మరీ దారుణంగా ఉంటాయి.

ఈశాన్య వీధిపోటు గల గృహమునకు నైరుతిలో ఉప గృహము ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయి. ఆలోచన చేయండి. మహాద్భుతంగా ఊహించని ఫలితాలు అందుతాయి. ఇలాంటి ఎన్నో విచిత్రాలు వాస్తు శాస్త్రంలో కలవు.

రామలక్ష్మణులులాంటి అన్నదమ్ములు గల గృహములో ఆగ్నేయ వాయవ్య దోషాలు ఉన్నప్పుడు అన్నదమ్ములు ఇరువురూ ఏదో ఒక విషయంపై రాజీ పడని ధోరణిని ప్రదర్శించి సమాజంలో కుటుంబానికి

చెడు పేరును ఆపాదిస్తారు. ఓ పేరు పొందిన ధనవంతుడు కలడు. ఇతని గృహమునకు దక్షిణ భాగమున ఆనుకొని ఉన్న గృహం వారు తమ గృహాన్ని పడగొట్టి నూతన గృహాన్ని నిర్మించాలని తలచి పునాదులు కూడా తీసారు. సమయానికి వారికి ధనం అందకపోవడం వల్ల గృహ నిర్మాణమును ఆపి వేశారు. అయితే ఏ పాపమూ ఎరుగని ధనవంతునికి ఈ నిర్మాణము ఆపి వేయడంతో అనేక కష్టాలు అనుభవించాడు. కష్టపడి సంపాదించిన సొమ్ము కళ్లముందే పోతుంటే గుండెలవిశేలా ఏడ్వడం మాత్రం చేయగలిగాడు.

పశ్చిమములో గల అధిక ఖాళీ స్థలమును ఆరోగ్యాన్ని కర్కశంగా త్రుంచివేస్తుంది. అవమానాల పాలు, శత్రువు చేతిలో పీడింపబడడం, మానసిక క్షోభ, ఆర్థిక పతనం లాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కోవలసి వస్తుంది.

ఈశాన్యం లోపించిన గృహములోని వారికి అన్నీ కష్టాలే. అభివృద్ధి ఆగిపోతుంది. ఎంతో కష్టపడి కాని పనులను పూర్తీ చేయాలని తలుస్తారు. కాని పనుల కోసం గాడిద కష్టం చేస్తారు. సులభంగా అయ్యే పనులు కూడా ఎప్పుడూ తొందర పెడుతూ ఉంటాయి. సంఘర్షణ వదలదు. ఇతరుల ఎదుగుదలను చూస్తూ ఉండాలి. అజమాయిషీకి తలవంచుతూ ఉండాలి, ఎవరో ఒకరు ఎప్పుడూ నెత్తిన కూర్చొని ఉంటారు. ఉన్న సమయము, అధిక శక్తిని ఉపయోగించి వారిని దించుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటారు.

పేరు మోసిన కంపెనీలను సైతం బోర్డులు తిప్పేసేలా వాయువ్యము అజమాయిషీ చేస్తుంది. నిరంతర మానసిక వేధన. కృంగి పోవడం, ఇతరులచే ఎప్పుడూ మాట పడుతుండడం, అప్పులు ఇచ్చే వారు సిద్ధంగా ఉండడం, అయిన కాటికి అప్పులు చేసి ఉన్న ఆస్థులు అమ్ముకోవడం ఒకటనేమిటి ఎన్నో విధాలా

వాయవ్యము గృహస్థులను పీల్చి పిప్పి చేస్తుంది. రాజు లాంటి వాడిని బికారిని చేస్తుంది. ఏనుగు లాంటి వ్యక్తిని పీనుగులా చేస్తుంది.

ఆరోగ్యంతో బాగా ఉన్న కుటుంబాన్ని ఎన్నో కష్టాల పాలు చేసి నిరంతర అనారోగ్యాన్ని సృష్టించి ఒక్కోసారి మరణాన్ని ప్రసాదించి కుటుంబ సభ్యుల ఎడబాటును సృష్టించి జీవితంపై విరక్తిని కలిగిస్తుంది. అదే నైరుతి. మహా సామ్రాజ్యమని చెప్పుకునే సంస్థ సైతం నైరుతి దోషాల వల్ల అవసాన దశలో ఉన్న సింహంలా తయారు అవుతుంది. సింహం తన జీవితపు చివరి రోజుల్లో అనుభవించే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. వయస్సులో ఉన్నప్పుడు బెదిరిన ఎన్నో జంతువులు వయస్సు ఉడిగిన తర్వాత దరిదాపులకే వచ్చి సార్వభౌమాధికారాన్ని సవాల్ చేస్తుంటాయి. ఎత్తు ఎదగరాదు. ఎదిగిన తర్వాత క్రింద పడరాదు. మనస్సుకు జీర్ణించుకోవడానికి చాలా కష్టంగా ఉంటుంది. ఇది ముమ్మాటికీ నిజం. ఉన్నత స్థాయికి చేరిన తర్వాత క్రిందపడే రోజులను చూస్తూ తట్టుకోలేక

ఒక్కోసారి ఆత్మహత్య చేసుకుంటుంటారు.

బాగా బ్రతికిన వాడిని సైతం అవమానాల పాలు చేస్తూ కాని పనులతో వేధిస్తూ క్రూరమైన ఆలోచనలను కలిగిస్తూ ఇతరులకు హాని చేసే పద్ధతులను పాటింప జేసేలా చేసి అతఃపాతాళానికి త్రొక్కి, కాని పనులు కావించి సంఘంలో తల దించుకునేలా చేసి ఋణం తీర్చు కుంటుంది, ఆగ్నేయ దోషం.

ఆగ్నేయ దోషం సామాన్యమైనది కాదు. మనిషి బ్రతికి ఉండగానే జీవితాన్ని మొత్తం రుచి చూపిస్తుంది.

ఉత్తర స్థలము కొంటే మంచిదని, ఉన్న గృహానికి ఉత్తర స్థలాన్ని కలుపుకొంటే మంచిదని భావించి ఎన్నో ముఖ్యమైన విషయాలను మరచి నాశనం అయిన వారు ఎందరో. అప్పటి వరకు ఉన్న ఈశాన్య ద్వారము ఉత్తరం భారీగా పెరగడం వల్ల ఆగ్నేయ ద్వారమై మనిషిని పీల్చి పిప్పి చేస్తుంది. ఒక్కోసారి అక్రమ సంపాదనకు ఒడిగట్టి ప్రత్యక్ష్యంగా దొరికేలా చేసి బాకీని

తీర్చుకుంటుంది.

కులాశాగా సాగిపోయే జీవితంలో మరణం వస్తే చాలని తలచేలా చేసి ప్రతీకారం తీర్చుకుంటుంది. దక్షిణ, దక్షిణ నైరుతి గుంతలు.

ఇంట పశ్చిమము అధికంగా ఉన్నట్లు అయితే మన శత్రువు చేతిలో గల మన జుట్టును వదిలించుకోవడానికి ఆపసోపాలు పడాల్సి వస్తుంది. మన శత్రువు ఎవరైనా కావచ్చును. మనిషో, డబ్బో, కుటుంబ సభ్యులో, పరిస్థితులో.

## వాస్తు జనరల్ పాయింట్స్

సులభంగా అర్థమయ్యే కొన్ని విషయాలను పాయింట్స్ రూపకంగా తెలుసుకుందాము.

నాగభూషణం తెలివైన వాడు, పొరపాటున కూడా రూపాయి ఖర్చు పెట్టడు, మహా పీనాసి. ఎలాగోలా ఎదుటి వాడి పై ఖర్చును రుద్ది తను తప్పించుకుంటుంటాడు. జీవితంలో మొదటి సారిగా ముందే

నిర్మించిన గృహాన్ని కొన్నాడు. గృహాన్ని కొనే ముందే ఓ స్నేహితుడు వాస్తు సిద్ధాంతి సలహాను పొందమని చెప్పాడు. తొక్కలో సిద్ధాంతి అతనికెందుకు ఖర్చు అని గృహాన్ని కొని, కొన్ని చిన్నపాటి మరమ్మత్తులు చేసి గృహ ప్రవేశం చేశాడు. ఆశ్చర్యము ఏమిటంటే గృహ ప్రవేశం చేసిన రెండు సంవత్సరాలలో నాగభూషణానికి మాయలు తెలియకపోయినా  మాయ మయ్యాడు. వస్తున్న కష్టాలను తట్టుకోలేక అయిన కాటికి నూతనంగా కొన్న గృహాన్ని అర్థ రేటుకు అమ్ముకొని అర్జెంటుగా పొలిమేరలు దాటాడు. మనపై మనకు విశ్వాసం వుండవచ్చును. వాస్తు శాస్త్రమును నమ్మక పోవడమే జరిగిన పొరపాటు. కొన్న గృహానికి ఈశాన్య లోపం.

ఈశాన్య దోషము గల గృహాన్ని కొనవద్దు.

మధు, సుస్మితలు నూతన దంపతులు. నూతన దాంపత్య మధురమైన జీవితాన్ని, రోజులను

ఆశ్వాదిస్తున్న తరుణం. ఉద్యోగ రీత్యా నూతన దంపతులు వేరే ఊరికి వెళ్లి కొత్త కాపురం పెట్టారు. రోజూ పండగే. మూడు నెలలు తిరుగక ముందే ఒకరంటే ఒకరికి పడటం లేదు. చివరికి మామిడాకులు విడాకులయ్యాయి. ఆగ్నేయం పెంపు వాయవ్య ముఖ ద్వారము.

ఆగ్నేయము పెరిగిన గృహాన్ని కొనవద్దు. వాయవ్యం గుండా గృహానికి నడక ఉన్నట్లు అయితే దరిద్ర్యం. ఇటువంటి గృహములో బాడుగకు కూడా ఉండవద్దు.

ప్రసాద్‌కు ఓ పేరు మోసిన కంప్యూటర్ కంపెనీ డిస్ట్రిబ్యూషన్ లభించింది. కంప్యూటర్లకు విపరీతమైన గిరాకీ. షాపు, గృహము ఒకే చోట ఉన్నాయి. స్థలము సరిపోవడం లేదు. యోచించి నూతన గృహాన్ని బాడుగకు తీసుకున్నాడు. మూడు సంవత్సరాలు తిరక్కముందే విషయం ఏమీ తెలపక తనకున్న స్థలాలను అమ్ముకొని

వేరే ఊరికి వెళ్లిపోయాడు. కారణం నూతనంగా బాడుగకు తీసుకున్న గృహానికి దక్షిణ నైరుతి వీధిపోటు.

దక్షిణ నైరుతి వీధిపోటు గల గృహాన్ని కొనడం మాట అటుంచి బాడుగకు కూడా తీసుకోవద్దు. దక్షిణ నైరుతి వీధిపోటు దరిద్ర్యమైనది. స్థబ్దుగా తన పని తాను చేసుకొని పోతుంది.

రామమోహన్ రావు ఓ పేరు మోసిన డెంటిస్ట్ (పంటి డాక్టర్). ఈయన రూటే వేరు. ప్రతి ఒక్కటీ క్లాస్. అద్భుతంగా తీర్చిదిద్దిన డెంటల్ హాస్పిటల్. మనస్సుకు హత్తుకునేలా వాల్ పేయింటింగ్స్. నాలుగు ఆక్వేరియమ్స్ (చేపల తొట్టి) ఇందులో రకరకాల రంగుల చేపలు. ఇంపోర్టెడ్ కారు, హాస్పిటల్‌లో తివాచి, నురగ వచ్చేలా కాళ్లు కడుక్కొని శుభ్ర పరుచుకొని తివాచీపై కాలు పెడితే ఎక్కడ మాసిపోతుందో, అంతటి అద్భుతమైన తివాచి. అయితే ఫలితాలు భయానకం. ఎప్పుడూ అప్పుల రోధ.

పూర్తిగా అభద్రతా భావం. ఎందుకో తెలియదు ఎంత కొట్టుకు చచ్చినా హాస్పిటల్‌కు ఎవరూ రారు. ఆర్థిక నష్టం, ప్రతి ఒక్క విషయంలోనూ బేజారే. ఏం చేయాలో పాలుపోవడం లేదు. వాస్తా! అసలుకు అది పని చేస్తేనే కదా, కొందరు బద్ధకస్థులు సంపాదన చేసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న శాస్త్రమే వాస్తు. ఎవరు చెప్పినా నమ్మడు. రెండు సంవత్సరాలు అయిన పిదప ప్రస్తుతం దేవుని కన్నా వాస్తును బాగా నమ్ముతున్నాడు. వాస్తు ఫలితాలను రుచి చూశాడు. వీరికి పశ్చిమ నైరుతి వీధిపోటు ఉండేది.

పశ్చిమ నైరుతి వీధిపోటు గృహస్థుడిని అగాధము లోనికి నెట్టివేస్తుంది. అభద్రతా భావం, ఆర్థిక నష్టం, అనారోగ్యాలు, ఎదుగుదల లేకపోవడం.

రవిశంకర్ కష్టజీవి. ప్రతి నిమిషాన్ని గంటలుగా భావిస్తాడు. ఒక్క క్షణాన్ని కూడా వ్యర్థం చేయడు. పాపం శానిటరీ వ్యాపారం, ఇచ్చిన అప్పులు రావు, ఉదయం

నుంచి రాత్రి లోపు నాలుగు సార్లు డాక్టర్ రావడం, ఎప్పుడూ ఇంటిలో అనారోగ్యమే. పశ్చిమము అధిక ఖాళీ.

పశ్చిమ భాగం ఎక్కువగా ఖాళీ ఉండరాదు. అనారోగ్యం, ఆర్థిక నష్టం, క్షోభ ఇతరత్రా.

పుష్పరాజుది వడ్డీ వ్యాపారం. వ్యాపారం బాగా జరుగుతుండడంతో ఒక గృహాన్ని కొన్నాడు. కొని ఇంకా సంవత్సరం కూడా గడవలేదు బ్యాక్‌గ్రౌండ్‌లో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. అప్పు తీసుకునే వాళ్లు ఎక్కువయ్యారు, కట్టే వాళ్లు కనుమరుగయ్యారు. లాభాలు వస్తున్నాయి కదా అని పుష్పరాజే బయట నుంచి తక్కువ వడ్డీకి తీసుకువచ్చి ఎక్కువ వడ్డీకి అప్పులు ఇవ్వసాగాడు. రావలసింది రావడం లేదు, కట్టాల్సిన చోట వత్తిడి అధికమైంది. దినాలు గడిచే కొద్దీ తెల్లవారితే భయం అధికం కాసాగింది. రాత్రి అయితే కాస్త ధైర్యంగా ఉంటుంది. ఎలాగో ఇలాగే సంవత్సరం గడిపాడు. ఇక

పరిస్థితి సాధ్యం కావడం లేదు. అప్పులు ఇచ్చే వాడు అప్పుల పాలయ్యాడు. పుష్పరాజు చెడ్డవాడు కాదు. కానీ బ్రతుకు తెరువు కోసం కొత్త ఆలోచనలు చేయసాగాడు. అందులోనూ వ్యతిరేకం జరిగింది. తట్టుకోలేక ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించాడు, అప్పుకు తెచ్చిన త్రాడు తెగి కిందపడ్డాడు. ఒళ్లు గీరుకుపోయింది. కంటి నిండా నీరు, చివరికి చావడానికి కూడా తనకు కుదరడం లేదు, పాపిష్టి బ్రతుకు. ఎవరికి ఏ పాపం చేశానో తెలియదు, 4 దినాలు తర్వాత ఓ మిత్రుని సలహాతో తన ఇంటికి వాస్తు చూపించుకొని నేడు హాయిగా బ్రతుకుతున్నాడు. ఇంటికి ఉత్తర వాయవ్యం పెరిగింది. వాయవ్య నడక.

ఉత్తర వాయవ్య నడక, ఉత్తర వాయవ్యం పెరగడం మనిషిని ప్రతి క్షణమూ కృంగదీస్తుంది. మానసిక క్షోభను భారీగా కలుగజేస్తుంది. ఆత్మహత్యా ప్రయత్నాలకు

పురిగొల్పుతుంది. ఇంకా ఎన్నో వైపరీత్య విచిత్రాలను కలుగజేస్తుంది. తస్మాత్ జాగ్రత్త.....

వాయువ్య దోషాలను ఎప్పటికీ నిర్లక్ష్యంగా చూడకూడదు.

ఆగ్నేయ దోషాల వల్ల అనర్థం తప్పదు.

ఈశాన్యము కుంటిది అయితే బ్రతుకంతా అవిటి తనమే.

ఎన్నో సమస్యలకు పరిష్కారాన్ని చూపిస్తుంది తూర్పు ఈశాన్య వాలు వరండా.

ఆర్థిక నష్టాలను అరికడుతుంది ఉత్తర వాలు వరండా.

దక్షిణ గుంతతో ఆరోగ్య నాశనం, ఆర్థిక పతనం.

బలమైన ప్రహారీ వల్ల చెడు పరిసర వాస్తు ప్రభావము హరించబడును. బలమైన ప్రహారీతో బలం తప్పదు.

ఊరి బయట గృహాలు లేని ప్రాంతంలో నిర్మాణము

సాగిస్తే తస్మాత్ జాగ్రత్త.,.. వాస్తు సిద్ధాంతి సలహా లేనిది గృహ నిర్మాణం చేయవద్దు. ఇంటికి మేడను వేసుకోవద్దు.

తూర్పు ఈశాన్య, ఉత్తర ఈశాన్య ద్వారాల వల్ల సులభ విజయం, ఆర్థిక అభివృద్ధి, మానసిక ప్రశాంతత.

నైరుతి గదిలో పెద్ద పెద్ద కిటికీలు వద్దు.

మేల్ సైట్ల నిర్మాణములలోసాధ్యమైనంత వరకు వంటగదికి పశ్చిమ వాయవ్య ద్వారము కన్నా ఉత్తర ఈశాన్య ద్వారమును ఏర్పాటు చేసుకోవడం ఉత్తమము.

మీరు కొనబోయే స్థలమునకు దక్షిణ భాగములో కానీ లేదా పశ్చిమ భాగములో కానీ అపార్ట్‌మెంట్ ఉన్నట్లు అయితే ధర కాస్త ఎక్కువైననూ స్థలాన్ని వదులుకోవద్దు.

గృహములో ఏడుస్తున్న ఫోటోలు, ముండ్లు కలిగిన చెట్ల ఫోటోలు ఉంచుకోవద్దు. బోసినవ్వుల పాపాయిలో లక్ష్మీ మాత ఉంటుందని మన నమ్మకం. ఇటువంటి

ఫోటోలు ఇంటిలో నిరభ్యంతరంగా ఉంచుకోవచ్చు. ఖర్చు తక్కువ ఫలితం ఎక్కువ.

భగవంతునికంటూ మన ఇంటిలో ఒక గదిని వదిలి వేయడం చాలా మంచిది. అదే పూజాగది. ఎంతో ప్రశాంతం. భగవంతుని ఆశీర్వాదానికి తొలిమెట్టు.

తూర్పు, ఈశాన్య భాగాల్లోని బరువులు మనకెప్పటికీ అవమానాలు, ఆపదలు తీసుకు వస్తుంటాయి. యుద్ధ ప్రాతిపదికన వీటిని మీ గృహ నైరుతిలో వేసుకోండి.

## ఇతర విషయాలు

కష్టపడనిదే విజయము, ధనము రాదు. కష్టపడి సంపాదించి ఇతరులకు ఆదర్శప్రాయులు కండి.

ప్రతి ఒక్క గృహములోనూ భార్యభర్తల మధ్య మనస్పర్థలు ఎన్నో ఉంటాయి. మన గృహములో వచ్చే గొడవలు మనకు మాత్రమే ప్రత్యేకం కాదు. అలా అనుకుంటే మూర్ఖమే. కలసిపోవాలి, సర్దుకుపోవాలి.

**స్త్రీలకు :-**

రాజును చూసిన కళ్లతో మీ భర్తను చూడవద్దు. మీ భర్తను అనుమానిస్తున్నారంటే మిమ్ములను మీరే అనుమానించినట్లే. మీ ప్రేమలో దోషముంటేనే ఇలా జరుగుతుంది.

అధిక ఖర్చుల వల్ల ఇబ్బందుల పాలయ్యేది మీ భర్తే కాకుండా మీ కుటుంబం మొత్తం పీడింపబడుతుంది.

అలసిపోయి ఇంటికి వచ్చిన భర్తకు ఆయాసం వచ్చే మాటలు చెప్పవద్దు. ముందుగా సేద తీర్చి నవ్వించాలి, ఆపై తప్పదుగా దరిద్ర్యపుగొట్టు వార్తలు, కానీయండిమరి.

ఎప్పుడూ టి.వి. వీక్షణమేనా, అదొక ఇడియట్ బాక్స్. దీని బదులు గృహాన్ని శుభ్రంగా ఉంచుకోండి, మీ భర్త బాగోగులు చూసుకోండి.

మీ భర్త ముందు శుభ్రంగా ఉంటూ, ఎప్పుడూ

నవ్వుతూ ఉండండి. మీ భర్తపై ప్రేమ లేకపోతే మీ జీవితానికే అర్థము లేదు. మీ భర్తనే మీకు దైవం. మీ భర్తను సంబోధించేటప్పుడు మీరు అనాలి, నీవు అనరాదు.

పోషకాహారం కలిగిన వంటలను మాత్రమే ఎక్కువగా వండుతూ ఉండండి. బయటి ఆహారంపై మక్కువ వద్దే వద్దు. అయితే ఎప్పుడైనా సరదాకు మాత్రమే మూడు నెలలకు ఒకసారి చాలు. పదే పదే అయితే అనారోగ్యం.

**పురుషులకు :–**

పరాయి ఇంటి నుంచి మీ గృహములోనికి కాలు పెట్టి మీ శ్రీమతి అయ్యి మీ కుటుంబ సభ్యురాలైంది. ఇదే పనే మీ తల్లి కూడా చేసిందనే విషయం మరువరాదు. ఈవిడ మీ గృహ అతిథి. అతిథి మర్యాద మరువరాదు. నా భావన మీ శ్రీమతిని జాగ్రత్తగా చూసుకోమనే.

ఇటువంటి భర్త దొరికితే చాలు అనుకోవాలి కానీ, ఇలాంటి భర్త దొరికాడేంటి అనుకోరాదు. ఈ భావన మీ శ్రీమతికి వస్తే ఆ తప్పు అక్షరాలా మీదే.

రాణిని చూసిన కళ్లతో మీ శ్రీమతిని చూడవద్దు. పరాయి స్త్రీలపై మోజు మీ కుటుంబ పతనానికి నాంది. మీ శ్రీమతిని తక్కువ చేసి మాట్లాడుతున్నారంటే భవిష్యత్తులో మీ విలువ తగ్గుతున్నట్లే.

బయట మీరు ఏమి తీసుకున్నా మీ శ్రీమతికి కూడా అందులో భాగముండాలి.

మీకు తెలియకుండా మీ సంపాదనను మీ శ్రీమతి తస్కరిస్తూ ఉంటే ఆ సొమ్ము మీ కుటుంబానికి వినియోగం అవుతూ ఉంటే తెలిసినా తెలియనట్లే ఉండండి. మీరు చేసే పొరపాట్లను చెప్పకనే చెబుతున్నట్లే. ప్రతి స్త్రీకి తమ స్వంత ఖర్చులంటూ కొన్ని ఉంటాయి. గమనించి వారికంటూ కాస్త సొమ్మును కేటాయించాలి.

ఎన్ని వ్యవహారాలు ఉన్నా ప్రతి దినమూ కుటుంబాని

కంటూ కాస్త సమయాన్ని కేటాయించి తీరాల్సిందే. అప్పుడప్పుడు కుటుంబం మొత్తాన్ని బయటకు తీసుకెళ్లాలి.

మీరు జల్సా చేస్తే మీ పిల్లలు ఇబ్బందులు పడతారు. మీ తండ్రి జల్సాలు చేయలేదు కాబట్టే ప్రస్తుతం కాస్త అయినా మీకు ఆస్థి లభించింది. ఈ విషయం ఎప్పటికీ మరువద్దు. మీ కుటుంబంపై మీరు విపరీతంగా ప్రేమను పెంచుకోవాలి. కోపం అసలుకే పనికి రాదు.

కోపం ఎక్కువ అయితే మూర్ఖత్వం పెరుగుతున్నట్లే.

ఇంటిలో పిల్లలకు విద్య సరిగా లభించడం లేదంటే వారిపై కేకలు వేయడం మాని మూల కారణాన్ని వెతకండి. వాస్తు సరిచేసుకుంటే పిల్లల చదువులు బాగుంటాయి.

మీ పిల్లలు అల్లరి పాలవుతున్నారంటే అందుకు ఒక కారణం మీది కూడా. ముందుగా మీరు మారాలి.

వాస్తు పాటించిన చిన్న సంస్థలు నేడు ఎంతో ఎత్తుకు

ఎదిగాయి. వాస్తు తప్పకుండా పని చేస్తుంది. అయితే మీరు ఎంచుకునే సిద్ధాంతిలోనే అంతా ఉంది. సరిలేని వ్యక్తిని చూసి శాస్త్రాన్ని తప్పు పట్టడం సరికాదు.

పుస్తక పఠనము ఎప్పటికీ మంచిదే. టి.వి.లు చూడటం ఆరోగ్య వినాశనం. పూర్వ కాలము మన పెద్దలు ఆరోగ్యంగా, చలాకీగా ఉండేవారు. నేడు మనం కష్ట పడడం తగ్గించి సుఖపడడం ఎక్కువ అవుతున్నది. భవిష్యత్తులో ఇది మనకు ప్రమాదాన్ని తీసుకువస్తుంది. మసాలా ఆహారాలు నాలుకకు మాత్రమే రుచి, శరీరానికి విషంతో సమానం. నాలుకను చూడవద్దు, శరీరాన్ని చూసుకోండి. ఆరోగ్యంగా ఉంటే అన్నీ సాధిస్తాం.

పచ్చి కూరగాయలు ఆహారంతో పాటు తప్పకుండా తీసుకోవాలి. పండ్లు తీసుకోవడం చాలా మంచిది.

ప్రతి దినం కనీసం నాలుగు కిలోమీటర్లు అయినా నడవండి. లేదా మీ పనులకు మోటారు సైకిళ్లను వాడకుండా సైకిల్‌ను వాడండి. ఆరోగ్యం పైగా ఆదా.

### శుభవాస్తు

527 పేజీల పుస్తకం ఎందరో విమర్శకుల మెప్పును సైతం పొందినది. వాస్తు పుస్తకాలు వచ్చిన ఎన్నో సంవత్సరాల తర్వాత విడుదల అయిననూ రికార్డు స్థాయిలో పుస్తకాలు అమ్ముడుపోతున్నాయి. తప్పకుండా కొనండి.

వెల : కేవలం రూ. 135/- మాత్రమే.

### శుభవాస్తు సలహాలు

మీ కోసం ఎన్నో వాస్తు సలహాలను ఏరి కోరి పొందికగా కూర్చి మీకందించినటువంటి పుస్తకం. చక్కటి సలహాలు, అపూర్వ సంగతులు, ఎన్నో విషయాలు, సులభ రీతిగా సాగే అపురూప విలువైన సమాచారం.

వెల : రూ. 36/- మాత్రమే.

శుభవాస్తు **వీధిపోట్లు - ఫలితాలు**

భారతదేశంలో విడుదలైన ఎన్నో వాస్తు పుస్తకాలలోనే ఒక ఆణిముత్యంగా ఈ వీధిపోట్లు - ఫలితాల పుస్తకాన్ని చెప్పుకోవచ్చును. వీధిపోట్లపై వెలువడిన ఒక అద్భుతమైన గ్రంధము. వెంటనే కొనండి.

వెల : కేవలం రూ. 62/- మాత్రమే.

శుభవాస్తు **వాస్తు ప్రశ్నలు - సమాధానాలు**

ఇందులోని రచనా శైలి కోసం పుస్తకము అమ్ముడు పోతున్నదంటే రచన ఎలాగుంటుందో మీరే అర్ధము చేసుకోవచ్చు. ఆశ్రమ వాతావరణం, ఆహ్లాదంగా సాగే సంభాషణలు, అపూర్వ విషయాలు. ఒక అద్భుతమే.

వెల : రూ. 35/- మాత్రమే.

శుభవాస్తు **వాస్తు విశేషాలు**

ముఖ్య విషయాలను క్లుప్తంగా తెలుపుతూ వెలువరించినటువంటి పుస్తకం. ఆశ్చర్య పరుస్తున్న ఈ పుస్తక అమ్మకాలు. కొన్న వారందరూ తక్కువ ధరకే ఎక్కువ విషయాలు తెలియజేశారన్నారు.

వెల : కేవలం రూ. 35/- మాత్రమే.

శుభవాస్తు **పడక గదులు - వాస్తు**

పడక గదులపై దేశంలోనే ప్రపథమంగా విడుదలైన అపురూప పుస్తకం. ఈ పుస్తకాన్ని కొన్న వారందరూ ఈ పుస్తక విషయాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇతరులచే కొనిపిస్తున్నారు. ఈ పుస్తకాన్ని మాత్రం తప్పకుండా కొనండి.

వెల : కేవలం రూ. 90/- మాత్రమే.


శుభవాస్తు **పరిసర వాస్తు**


మనం ఊహించలేని ఎన్నో విషయాలు వాస్తు శాస్త్రంలో కలవు. ఇలాంటి ఎన్నో సంగతులను పరిసర వాస్తు పుస్తకంలో తెలుసుకోవచ్చును. ఈ పుస్తకాన్ని మొదటే ఎందుకు విడుదల చేయలేదని అనేకులు ప్రశ్నించారు.


వెల : కేవలం రూ. 90/– మాత్రమే.


శుభవాస్తు **విదేశాలు - వాస్తు**


వివిధ దేశాల గృహాలు, వాస్తు సవరణలు, కొత్త కొత్త సమాచారాలు. విదేశాలకు వెళ్లాలనుకునే వారి కోసం, విదేశాలలో నివసించే మన వారి కోసం, విదేశాల గురించి తెలుసుకోవాలను కుంటే ఈ పుస్తకం ఎంతో సహాయం చేస్తుంది. తక్కువ ధర ఎక్కువ సమాచారం.



N
తూర్పు వీధి
బోరు
మెట్లు
వాలు వరండా
కిచెన్
హాలు
డైనింగ్
దేవుని గది
బెడ్ రూం
ఉత్తరము
దక్షిణము
పడమర



N
తూర్పు వీధి
బోరు
మెట్లు
వాలు వరండా
కిచెన్
డైనింగ్ &
దేవుని గది
హాలు
స్టోర్ రూం
బాత్
బెడ్
బెడ్
రూం
ఉత్తరము
దక్షిణము
పడమర



N
తూర్పు వీధి
బోరు
మెట్లు
వాలు వరండా
దేవుని గది
కిచెన్
ఉత్తరము
దక్షిణము
హాలు
డైనింగ్
బాత్
బెడ్ రూం
బెడ్ రూం
పడమర



N
తూర్పు వీధి
బోరు
మెట్లు
వాలు
కిచెన్
సన్‌షేడ్
డైనింగ్
హాలు
దేవుని గది
స్టోర్
బాత్
బెడ్‌రూం
బాత్
బెడ్‌రూం
బెడ్‌రూం
ఉత్తరము
దక్షిణము
పడమర



N
తూర్పు వీధి
బోరు
మెట్లు
వాలు వరండా
దేవుని గది
కిచెన్
డైనింగ్
హాలు
ఉత్తరము
దక్షిణము
బాత్
యుటిలిటీస్
బాత్
బెడ్ రూం
బెడ్ రూం
పడమర



N
దక్షిణ వీధి
హాలు
బెడ్ రూం
బాత్
పూజ గది
డైనింగ్
కిచెన్
తూర్పు
పడమర
బోరు
ఉత్తరము



N
దక్షిణ వీధి
కిచెన్
బెడ్
రూం
దేవుని గది
బాత్
బెడ్
రూం
బాత్
తూర్పు
పడమర
వాలు వరండా
బోరు
మెట్లు
ఉత్తరము



N
దక్షిణ వీధి
ఆఫీస్ రూం
బెడ్ రూం
బాత్
హాలు
పూజ గది
కిచెన్
తూర్పు
పడమర
వాలు వరండా
బోరు
మెట్లు
ఉత్తరము



N
దక్షిణ వీధి
మెట్లు
బెడ్ రూం
బెడ్ రూం
బాత్
స్టోర్
హాలు
డైనింగ్
దేవుని గది
కిచెన్
వాలు వరండా
బోరు
ఉత్తరము



తూర్పు
N
బోరు
మెట్లు
వాలు వరండా
కిచెన్
డైనింగ్ రూం
దేవుని గది
స్టోర్ రూం
హాలు
బాత్
సిట్టింగ్ రూం
బెడ్‌రూం
ఉత్తరము
దక్షిణము
పశ్చిమ వీధి



తూర్పు
N
బోరు
మెట్లు
కిచెన్
డైనింగ్
దేవుని గది
హాలు
స్టోర్‌రూం
బెడ్‌రూం
బాత్
సిట్టింగ్ రూం
ఉత్తరము
దక్షిణము
పశ్చిమ వీధి


తూర్పు
N
బోరు
మెట్లు
కిచెన్
హాలు
దేవుని గది
డైనింగ్
ఉత్తరము
దక్షిణము
సిట్టింగ్
బెడ్
రూం
బాత్
ఉపగృహము
పశ్చిమ వీధి


N
ఉత్తర వీధి
బోరు
ఆఫీస్ రూం
హాలు
పడమర
తూర్పు
బాత్
బెడ్ రూం
డైనింగ్
కిచెన్
పూజ
దక్షిణము


N
ఉత్తర వీధి
బోరు
దేవుని గది
హాలు
బెడ్‌రూం
బెడ్ రూం
కిచెన్ &
డైనింగ్
పడమర
తూర్పు
దక్షిణము


N
ఉత్తర వీధి
బోరు
ఆఫీస్ రూం
హాలు
బాత్
బెడ్ రూం
పూజ గది
బాత్
బెడ్ రూం
డైనింగ్
కిచెన్
పడమర
తూర్పు
దక్షిణము


N
ఉత్తర వీధి
బోరు
ఆఫీస్ రూం
బాత్
బెడ్ రూం
హాలు
బాత్
బెడ్ రూం
పూజ గది
డైనింగ్
పడమర
తూర్పు
దక్షిణము

## ప్రపంచంలోనే అతి పెద్ద వాస్తు వెబ్‌సైట్

ప్రపంచంలో వాస్తు వెబ్‌సైట్లు దాదాపుగా 8 లక్షల పై మేరకు ఉన్నాయి. వీటిలో విదేశీయులు నిర్మించిన వెబ్‌సైట్లు కూడా కలవు. వాస్తు శాస్త్రం మన భారతీయ శాస్త్రము. కొందరు తెలివి మీరిన విదేశీయులు వాస్తు శాస్త్రంపై పేటెంట్ పొందారు. ఈ శాస్త్రం పుట్టినది మన భారత గడ్డపై అయిననూ మనకు ఈ శాస్త్రంపై హక్కులను కోల్పోవలసి వస్తున్నది. ఇదిలావుండగా మన దేశంలో నిర్మితమైన వాస్తు వెబ్‌సైట్లలో ఉత్తర భారతీయులు నిర్మించినది బాగా అధికము. దక్షిణ భారతీయులు వాస్తు శాస్త్ర వెబ్‌సైట్లను చాలా తక్కువగా నిర్మించారు. అందులోనూ మన తెలుగు వారు నిర్మించిన వాస్తు వెబ్‌సైట్లు అత్యల్పము. ఈ కొరతను తీర్చడానికి

www.subhavaastu.com వెబ్‌సైట్ నడుం బిగించింది. ఒక తిరుగు లేని వాస్తు శాస్త్ర వెబ్‌సైట్‌ను నిర్మించాలనే ఉద్ధేశ్యంతో ఎన్నో వ్యయప్రయాసకోర్చి అధిక ఖర్చును భరించి ఈ వెబ్‌సైట్‌ను నిర్మించడము జరిగినది. ఈనాడు ప్రపంచంలోనే అతిపెద్దదైన, అత్యంత సుందరమైన వాస్తు వెబ్‌సైట్‌గా అందరిచే పొగడబడుతోంది. ఒక దినములో ఈ వెబ్‌సైట్‌ను చూడడం కుదరదు. దీన్నిబట్టే ఈ వెబ్‌సైట్ ఎంత పెద్దదో అర్థం చేసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్ యొక్క అతి ముఖ్యమైన విశేషం ఏమంటే "ప్లాష్ వాస్తు వివిధ బాషల వెబ్‌సైట్లు". తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ ప్లాష్ వెబ్‌సైట్లు మీకు అందుబాటులో అదియునూ పూర్తీ ఉచితంగా చూడడానికి అందుబాటులో

ఉంచడమైనది. ఈ ఫ్లాష్ వెబ్‌సైట్లను చూడడానికి ఎందరో విదేశీయులు పోటీలు పడి మరీ చూడడం జరుగుతున్నది.

వాస్తు శాస్త్రమునకు సంబంధించి ఏ విషయం కావలసినా ఈ వెబ్‌సైట్‌లో పొందవచ్చును. ఈ వెబ్‌సైట్‌లో వాస్తు శాస్త్రమునకు సంబంధించి ఆడియో, వీడియో ఫైల్స్ మరియు తెలుగు బాషలోనే మొట్టమొదటి సారిగా విడుదలైన ఇ-బుక్స్‌ను పొందవచ్చును. ఆస్క్ యువర్ క్వశ్చన్ ద్వారా మీరు వాస్తు ప్రశ్నలను అడగవచ్చును. మీకు ఇ-మెయిల్ ఉంటే ఈ వెబ్‌సైట్‌లో సబ్‌మిట్ చేసినచో ఎన్నో నూతన విషయాల గురించి రిప్లై ఇ-మెయిల్స్ ద్వారా తెలుసుకోవచ్చును. పీరియాడికల్ వాస్తు అలర్ట్స్ పొందవచ్చును. వివిధ బాషలలో తెలియజేసిన వాస్తు

విషయాలను చూడవచ్చును. వాస్తు టిప్ ఆప్ ద డే హైలెట్. విడుదల అవుతున్న కొత్త కొత్త విషయాలను అనౌన్స్‌మెంట్ బాక్స్ ద్వారా తెలుసుకోవచ్చును. ఫ్లాష్ ద్వారా సైట్‌పై మరియు సురేష్ సిద్ధాంతి గారిపై తెలియజేసిన అభిప్రాయాలను తెలిసుకోవచ్చును. హౌ ఈజ్ మై ప్రాపర్టి ద్వారా మన ఆస్థుల వాస్తు ఎలా ఉందో తెలుసుకోవచ్చు. మొట్టమొదటి సారిగా విడుదల అయిన ఇ-బ్రోచర్‌ను చూడవచ్చును. వీధిపోట్లపై ప్రత్యేకించి ఫ్లాష్‌లో తయారైన క్లిప్స్‌ను చూసి వాస్తు శాస్త్రమును బాగా తెలుసుకోవచ్చు. డైరెక్షన్స్ లింకు ద్వారా దిక్కులు మరియు మూలల గురించి చక్కగా తెలుసుకోవచ్చు. సినీ యాక్టర్ల వాస్తు, ఫ్యాక్టరీల వాస్తు, ప్యాలెస్, బంగళా, ఫామ్ హౌస్, వాస్తు శాస్త్ర రీత్యా డబ్బు సంపాదించడం

ఎలా, క్వశ్చనైర్ లింక్ ద్వారా వాస్తు శాస్త్రంపై గల వివిధ రకాల ప్రశ్నలను, సమాధానములను తెలుసుకోవచ్చు. సైట్స్ అనే లింకు ద్వారా వివిధ రకాల స్థలాల గురించి తెలుస్తుంది. వాస్తు దోషాలు, వాస్తు రెమిడీస్, ఆస్ట్రాలజీ ఇలా ఎన్నో విషయాలను మరియు ముఖ్యంగా శ్రీ మంత్రాలయ రాఘవేంద్ర స్వాముల వారి మహిమలను తెలుపుతూ విడుదలైన ఇ-బుక్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇలా చెబుతూ పోతే ఎన్నో ఎన్నెన్నో వింతలు, విశేషాలు ఈ వెబ్‌సైట్‌లో చూడవచ్చును. దీనికి మీరు చేయవలసిందల్లా ఏమిటంటే మీరు www. subhavaastu.com ను క్లిక్ చేయడమే. త్వరలో కనీవినీ ఎరుగనటువంటి సరికొత్త వింతలు, విశేషాలతో మీ శుభవాస్తు.కామ్ వెబ్‌సైట్

అలంకరించబడుతూ ఉంటుంది. ఈ అలంకరణ ఎల్లకాలమూ కొనసాగుతూనే ఉంటుంది. ష్యూర్ గిఫ్ట్కై వెబ్సైట్లో అప్లై చేయండి. వెబ్సైట్ అభివృద్ధికి కూడా మీరు సహకరించవచ్చు. మీ ఆలోచనలు బాగుంటే సర్ప్రైజ్ గిఫ్ట్స్ లభిస్తాయి.

ఈ వెబ్సైట్ను ఎలా చూడాలి. ఇది అత్యంత సులభము. మీ కంప్యూటర్కు ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే www.subhavaastu.com ను టైప్ చేసి చూడవచ్చు. మీ ఇంటిలో కంప్యూటర్ లేకపోయినా, ఒకవేళ కంప్యూటర్ ఉండి ఇంటర్నెట్ కనెక్షన్ లేక పోయినా, మీ ఊరిలోనే గల ఇంటర్నెట్ సెంటర్కు వెళ్లి ఈ వెబ్సైట్ను చూడవచ్చును. భవిష్యత్తులో ఇంటర్నెట్దే రాజ్యం. దీనిపై మనకు కాస్త పట్టు కలిగి ఉండడం మంచిది.

ఈ వెబ్‌సైట్ గురించి ఎన్నో పత్రికలు, న్యూస్ పేపర్‌లు, టీ.వి.ల యందు అనేక వ్యాసాలను వ్రాయడం జరిగింది. ఇది నిజంగా మన తెలుగు వారికి గర్వకారణము.

షాపుల గురించి తెలుసుకోవాలంటే వాస్తు ఫర్ షాప్స్ అనే లింకు ద్వారా బాగా తెలుసుకోవచ్చు. ఈ లింకులో ఇంకో నాలుగు విభాగాలు ఉంటాయి. తూర్పు ముఖం షాపులు, ఉత్తర, దక్షిణ, పశ్చిమ ముఖం గల షాపుల గురించి వివరించడం కూడా జరిగినది.

వాస్తు ఫర్ హెల్త్ అనే లింకు ద్వారా ఆరోగ్యానికి వాస్తు చేసే సహాయం గురించి వ్రాయటం జరిగింది. వాస్తు ఫర్ వెల్త్ ద్వారా సంపదకు వాస్తు చేసే సహాయం ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చు.

ప్లాట్స్ విభాగం ద్వారా ప్లాట్లు కొనుగోలు విషయంలోనూ మరియు నిర్మాణ విషయంలోనూ ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోవచ్చు. ప్లాట్స్ అనే విభాగం ద్వారా అపార్ట్‌మెంట్ యందలి ప్లాట్ల గురించి మరియు మనం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చక్కగా చర్చించడం జరిగినది. ఇలా చెబుతూ పోతే చదవడానికే గంటలు గడవవచ్చు. అలాంటిది వెబ్‌సైట్‌లో చూస్తే ఇంకెంత సమయం పడుతుందో మీరే ఆలోచించండి.

ప్రతి దినము ఎన్నో కొత్త విభాగాలు చేర్చుతూ నిత్య నూతనంగా వెలిగి పోతున్న మన తెలుగు వారి వాస్తు వెబ్‌సైట్‌ను ప్రతి ఒక్కరూ చూడవచ్చు. మీకు తక్షణమే వాస్తు సలహా కావలసి ఉన్నచో వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చును. మీ ఇంటి ప్లానును పంపి

తగిన సవరణలను స్వీకరించవచ్చు. ఈ వెబ్‌సైట్‌పై మీరు తగిన సలహాలు కూడా ఇవ్వవచ్చును.

మీకు అన్ని విషయాలలోనూ విజయం ప్రాప్తించి తృప్తికరమైన జీవితాన్ని మీకు ప్రసాదించాలని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ.....

సురేష్ సిద్ధాంతి
0-98481 14778
**www.subhavaastu.com**